వైజ్ఞానిక ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాస్థాయిలో బుధవారం నిర్వహించనున్న విద్యా వైజ్ఞానిక ఇన్‌స్పైర్ ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డిఇఒ ఎం.కమలకుమారి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ స్థానిక జెడిపి బాలుర ఉన్నత పాఠశాల నందు జరగే ఈ కార్యక్రమానికి జిల్లాలో వివిధ పాఠశాలల నుంచి విచ్చేసే విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షించామన్నారు. జిల్లా సైన్స్ అధికారి సుబ్రహ్మణ్యం కార్యక్రమానికి వచ్చే విద్యార్థులకు ఏవిధమైన నటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పూర్తి పర్యవేక్షణ చేయాలని ఆదేశించామన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మధుసూదన రావు, జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ హనుమంతరావు, స్థానిక ప్రధానోపా ధ్యాయులు రాజారాజేశ్వరి, విత్తనాల శ్రీనివాస్, కామేశ్వరరావు, నేదునూరి హనుమంతరావు, ఎంఇఒ జిసూర్య ప్రకాశం, పాల్గొన్నారు.

బాధ్యతతో ఎన్నికల విధుల నిర్వహణ

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల సంఘ విధులను అధికారులంతా బాధ్యతతో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా స్పష్టం చేశారు.ఇతర జిల్లాల నుంచి బదిలీపై వచ్చిన అధికారులందరూ గతంలో ఎన్నోసార్లు ఎన్నికల విధులు నిర్వహించినప్పటికీ ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించరాదని ఆయన అన్నారు మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశపు హాలు నందు సాధారణ ఎన్నికలు 2024- ఎన్నికల నియమావళిలో భాగంగా ఎన్నికల వ్యయం, ఎక్సైజ్, జిఎస్టీ, ఎంసిసి, ఎంసిఎంసి తదితర 18 అంశాల కు సంబంధించి నియమించిన నోడల్ అధికారులతో సమన్వయ మొట్టమొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ, శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై ఆయా నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటరు లలో ఓటు హక్కు పరంగా నైతిక విలువలు పెంపొందిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీకి ఆస్కారం లేకుండా ప్రత్యేక దష్టిని కేంద్రీకరించాలని ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బందాలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బందీగా జరిగేలా చూడాలని, పట్టుబడిన వాటిని ఎన్నికల నియమావళి మేరకు సీజ్ చేయాల న్నారు. సీజ్ చేసే విషయం లో టీములలో రెవెన్యూ అధికారి పంచనామా నిర్వహించాలన్నారు అందుకు తప్పనిసరిగా టీం లో రెవెన్యూ అధికార్ని నియమించాల న్నారు. మానవ వనరుల నిర్వహణ కొరకు జిల్లా ట్రెజరీ విద్యాశాఖ ద్వారా ఉద్యోగుల వివరాలు తీసుకోవాలన్నారు.. అదేవిధంగా హెచ్ఒడీల సమర్పించిన డేటాతో సిబ్బంది వివరాలు చెక్ చేయాలని ఆదేశించారు. మెటీరియల్ నిర్వహణ డిఆర్ఒ చేపట్టాల న్నారు.ఎన్నికల సమయంలో సామాన్యులకు ఇబ్బందులు కలగకుండా పట్టుబడిన వాటిపై బందాల ద్వారా సమీక్షించు కుని త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవ సర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, నగదును జప్తు చేసిన సందర్భాలలో తగు రశీదువిధానం నిర్వహించి తప్పనిసరిగా రశీదులు అందించి చాలని ఆదేశించారు. అంతేకాకుండా తగిన ఆధారాలను చూపించి నగదును విడిపించుకునే వెసులు బాటు ఉందనే విషయాన్ని వివరించా లన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఒ వెంకటేశ్వర్లు డిఆర్‌డిఎ పీడీ శివశంకర్ ప్రసాద్, ఆర్అండ్‌బి ఎస్ఇ బి.రాము, సిఇఒ శ్రీరామచంద్రమూర్తి, నోడల్ అధికారి భీమేశ్వరరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం పికెపి.ప్రసాద్, డిసిఒ రాధాకష్ణ, డిఇఒ కమల కుమారి, డిటిఒ ప్రతాప్ రావు తదితరులు పాల్గొన్నారు.

అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి

ఎంఎల్‌సి ఐవి డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-అమలాపురం

డిఎస్‌సి-2024 నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అప్రెంటిస్ విధానాన్ని రద్దుచేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం అమలాపురం యుటిఎఫ్ హోమ్‌లో ఎంఎల్‌సి ఐవి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాడు ఎన్నికల ప్రచార సమయంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్‌సి వేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు ఐదేళ్ల గడిచాక ఎన్నికల సమీపిస్తున్న వేళ 6100 పోస్టులతో ఎన్నడూ లేని విధంగా అతి తక్కువ సంఖ్యలో మినీ డిఎస్‌సి ప్రకటించడం పెద్ద మోసం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2018 తర్వాత 2024లో ఆరు సంవత్సరాలకు 6100, పోస్టులే ఖాళీలు ఉన్నాయా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు 1994 లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల్లో అప్రెంటిస్ విధానం ప్రవేశపెట్టిందని ఈ విధానం రద్దు కోసం ఉపాధ్యాయులు ఉద్యమాలు పోరాటాలు చేసి అమరనిరాహార దీక్షలు చేసి అప్రెంటిస్ విధానం రద్దు చేసేలా చేశారని ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఐవి గుర్తు చేశారు. నాడు నియమించిన సిఎస్ రావు కమిటీ ఈ అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని సిఫార్సు చేసిందని 16 ఏళ్ల పోరాటం తర్వాత 2010లో అప్రెంటిస్ వ్యవస్థ రద్దు చేశారన్నారు. 2012లో డిఎస్‌సిలో రెగ్యులర్ నియామకాలు జరిగాయన్నారు మరలా 20 ఏళ్ల తర్వాత అప్రెంటిస్ విధానం తిరిగి ప్రవేశ పెట్టడం దుర్మార్గమని అన్నారు. ప్రతినెల ఒకటో తారీకున జీతాలు చెల్లించలేని రాష్ట్ర ప్రభుత్వం 2024 డిఎస్‌సితో ఉపాధ్యాయులను, నిరుద్యోగులను మోసం చేస్తోందన్నారు. ఉద్యోగుల బకాయిలు రూ.21,585 కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

'కోటిపల్లి' రైల్వే లైన్‌కు రాష్ట్ర ప్రభుత్వ నిధుల మంజూరు

ప్రజాశక్తి అమలాపురం

కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా భూసేకరణ కొరకు సిఎం వైఎస్.జగన్ రూ.50 కోట్ల నిధులను మంజూరు చేశారని ఎంపీ చింతా అనురాధ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.

రైల్వే లైన్ నిర్మాణం కోసం రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో రైల్వే ప్రాజెక్ట్ ముందడుగు వేసిందని ఎంపీ అన్నారు. గత ప్రభుత్వాలు జిఒలకే పరిమితమై కనీసం ఒక్క రూపాయి కూడా మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో రైల్వే ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న మాదిరిగా ప్రాజెక్ట్ నత్తనడకన సాగిందన్నారు. భూసేకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన రూ.50 కోట్లతో రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేవన్నారు ఇక నుంచి ప్రాజెక్ట్ పరుగులు తీస్తుందని హర్షం వ్యక్తం చేశారు. కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి ఇప్పటి వరకు రూ.1409 కోట్లు సాధించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదని అన్నారు. ఇటీవల ప్రకటించిన కేంద్ర బడ్జెట్లో కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్‌కు రూ.300 కోట్లు, కాకినాడ నుంచి కోటిపల్లి వరకు రైల్వే ట్రాక్ మరమ్మతులకు రూ.10 కోట్లు అని తెలిపారు అమలాపురం రూరల్ బట్నవిల్లి నుండి చించినాడ వరకు భూసేకరణ నిమిత్తం సిఎం జగన్ రూ.50 కోట్లు కేటాయించడం హర్షణీయమని ఎంపీ చింతా అనురాధ అన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో టెన్త్, ఇంటర్మీడియట్ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్) పబ్లిక్ పరీక్షలు నిర్వహణ కోసం నియమింపబడిన హైపవర్ జిల్లా కమిటీతో కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ (ఓపెన్) పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. పదో తరగతి పరీక్షలకు 1,376 మంది హాజరు అవుతారని వీరికి ఐదు పరీక్ష కేంద్రాలు, ఇంటర్మీడియట్ పాఠ్యాంశ పరీక్షలకు 5,199 మంది ప్రాక్టికల్ పరీక్షలకు 3,649 మంది హాజరవుతారని వీరి కొరకు 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. రెవెన్యూ విభాగం వారు పరీక్షా కేంద్రాల వద్ద144 సెక్షన్ విధించడం పోలీస్ విభాగం వారు శాంతిభద్రతల పరిరక్షణ ప్రశ్నావళి జవాబు పత్రాల తరలింపులో సెక్యూరిటీని నియమిం చాలన్నారు. పోలీస్ స్టేషన్లో ప్రశ్నా వళి పత్రాలు భద్రపరచాలన్నారు. విద్యాశాఖ రెవిన్యూ శాఖ పోలీసు విభాగం అధికారులు ఫ్లయింగ్ స్క్వాడ్ గా ఏర్పాటు కావాలన్నారు. పరీక్షా కేంద్రాల రహదారులలో ఆర్‌టిసి వారు విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు నడపాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక చికిత్స కిట్, ఓఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు జవాబు పత్రాల బండిల్సు భద్రపరచాలన్నారు. సార్వత్రిక విద్యాపీఠం టెన్త్, ఇంటర్‌పబ్లిక్ పరీక్షలు మార్చి 13 నుంచి మార్చి 27 వరకు పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు జెడ్‌పి సిఇఒ ఎ.శ్రీరామ చంద్రమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, డిఇఒ ఎం.కమల కుమారి, మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న ఎంపిడిఒ, డిఎల్‌డిఒ తదితరులు

ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని మారేడుబాక రోడ్డు, సంఘం కాలనీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలలో స్వాతంత్ర్య సమరయోధురాలు, భారత కోకిల సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు.

కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.ఆనందరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డిఎల్‌డిఒ ఎ.శాంతి, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవిలు మాట్లాడుతూ మహిళలందరూ సాంస్కృతిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో ముందంజలో ఉండాలని, అందుకు తగిన ప్రోత్సాహాలను మన ప్రభుత్వాలు కల్పిస్తున్నాయన్నారు. అనంతరం వారిని విద్యార్థినులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా సాధికారత విభాగం సభ్యులు సుధారాణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

జిల్లాలో పలుచోట్ల రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వర్తించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉప్పలగుప్తం పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్షతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు కోరారు. విలసవిల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ సలాది ఊర్మిళదేవి అధ్యక్షతన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ ఊర్మిళాదేవి ప్రారంభించారు. భీమనపల్లి పిహెచ్‌సి వైద్యాధికారులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, పంచాయతీ కార్యదర్శి దాసరి కష్ణాజీ, ఉంగరాల నాగేశ్వరరావు, ముత్యాల వెంకటనారాయణ, ఎఎన్ఎం లు ఆశా కార్యకర్తలు, వాలంటీర్ లు పాల్గొన్నారు. **మామిడికుదురు** ఈదరాడ లో లూటుకుర్రు పి హెచ్ సి ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపిపి కుసుమ వనజకుమారి, సర్పంచ్ చుట్టగుల్ల లక్ష్మీ ప్రారంబించారు. మండల పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వ్రరావు, కార్యదర్శి పి ఎస్ఎన్.రాజు ఏర్పాట్లు పర్యవేక్షంచారు. **రామచంద్రపురం**



ఉప్పలగుప్తం మండలం విలసవిల్లిలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కె.గంగవరం మండలంలోని బాలాంత్రం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చాగంటి సాంబశివరావు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామసచివాలయం నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చాగంటి సాంబశివరావు మాజీ ఎంపీపీ పెట్టా శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు, విఆర్ఒ సత్యనారాయణ, సెక్రటరీ సుందర్ రాజ్, ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆశా వర్కర్స్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ బాలాంత్రం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక పురోగతికి ప్రభుత్వ ప్రాధాన్యత

ప్రజాశక్తి-అంబాజీపేట

సంక్షేమ పథకాల ద్వారా మహిళల ఆర్థిక పురోగతిని పెంపొందించడనే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించిందని పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు.అంబాజీపేట మార్కెట్ యార్డ్ లో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం వైఎస్ఆర్ ఆసరా చెక్కులను ద్వాక్రా మహిళలకు అందజేశారు. క్రాంతి పథకం ఎపిఎం గంగాధరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాల్గవ విడత 1287 గ్రూపులకు12,647 మంది సభ్యులకు 9,70, 56,178 రుణమాఫీ చెక్కులు అందజేశారు. ఎంపిపి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, పార్టీ మండలశాఖ అధ్యక్షులు విత్తనాల శేఖర్ ప్రసంగించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎస్.లక్ష్మీ భార్గవి, ఎఎంసి ఛైర్మన్ వి.వెంకట్రాజు, సొసైటీ అధ్యక్షులు డి.సత్యమోహన్, సర్పంచ్ లు, సొసైటీ ఛైర్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.



ఆసరా చెక్కు అందిస్తున్న విప్పర్తి వేణుగోపాలరావు, ప్రజాప్రతినిధులు

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్ రాణి తదితరులు

నేడు టిడ్కో ఇళ్ల పంపిణీ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక గొల్లపుంత కాలనీలోని అందరికీ ఇల్లు పథకంలో భాగంగా నిర్మించిన టిడ్కో గృహాలను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను మున్సిపల్ ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గ రాణి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు చేతుల మీదుగా ఈ ఇళ్ళ పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫేజ్ వన్ లో 1344 యూనిట్స్ మిగిలి ఉండగా వాటిలో 1040 ఇళ్లకు రిజిస్ట్రేషన్ పూర్తయిందని వీటినే బుధవారం లబ్ధిదారులకు అందిస్తామన్నారు. ఆమె వెంట కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, మొండి మురళి, మహంతి అసిరినాయుడు, సాధనాల శివ భగవాన్,శెట్టి నాగేశ్వరరావు, టిడ్కో అధికారులు పాల్గొన్నారు.

ఆసీలు నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం చాంబర్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ అధ్వర్యంలో ఛాంబర్ సభ్యులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్‌ను కలిశారు. ఈ సందర్భంగా అమలాపురం పురపాలక సంఘం వేలం పాటల నోటిఫికేషన్‌లో రోడ్డు మార్జిన్‌ల నుండి రోజువారి వ్యాపారం చేసుకునే వారికి మినహాయింపు ఇవ్వాలని వారు కమిషనర్‌కు విన్నవించారు. దీనికి కమిషనర్ స్పందించి మీ సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని అన్నారు కార్యక్రమంలో ఛాంబర్ ప్రధాన కార్యదర్శి యెండూరి నాగేశ్వరరావు, కిరాణా వర్తక సంఘం ప్రెసిడెంట్ తిక్కిరెడ్డి రాంబాబు, కుప్పాల రామకష్ణ, సుందర్నీడి వెంకటేశ్వరరావు, అరిగెల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

త్వరలో జరగనున్న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు సంబంధించి కె.గంగవరం మండలంలోని సుందరపల్లి గ్రామంలో మంగళవారం ఓటర్లకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. రామచంద్రపురం సిఐ పిదొర రాజు ఈ సందర్భంగా ఓటర్లను చైతన్య పరిచారు. కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విద్య వైద్యం అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-కాట్రేనికోన

పల్లం గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరికీ విద్యా, వైద్యం అందించడమే లక్ష్యంగా ని నవ భారత్ గ్రామీణ అభివద్ధి చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తోందని ట్రస్ట్ ఛైర్మన్ అంగాడి రేవతి పేర్కొన్నారు. మంగళవారం పల్లం గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రేవతి మాట్లాడుతూ నేటి సమాజంలో అనేకమంది విద్య, వైద్యం అందక అనేక ఇబ్బందులకు, అసమానతలకు గురి అవుతున్నారనిానిని రూపుమాపేందుకే తమ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తోందన్నారు ఈ వైద్య శిబిరంలో 800 మంది గ్రామస్తులు పాల్గొనగా వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎముకలు సమస్యలతో బాధపడే పదిమందిని సమస్యలున్నట్టుగా గుర్తించి వారిని ఆస్పత్రికి రావలసిందిగా సూచించారు. ఈ శిబిరంలో జనరల్ విభాగానికి చెందిన డాక్టర్ విఆర్ఆర్.వసంత కుమార్, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కె.అరుణ్ కుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ ప్రత్యూష వైద్య సేవలు అందించారు. చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు, గ్రామ ప్రజలు, స్థానికులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్లు

సాయికృష్ణ, తహశీల్దార్, కపిలేశ్వరపురం

ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు మండలాలకు బదిలీపై వచ్చిన తహశీల్దార్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కపిలేశ్వరపురం తహశీల్దార్‌గా కె.సాయికృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన నరసాపురం కెఆర్ఆర్ నుంచి కపిలేశ్వరపురం తహశీల్దార్‌గా బదిలీ అయారు. నూతన బాధ్యతలు చేపట్టిన సాయికృష్ణను డిటి శ్రీనివాస్, విఆర్ఒలు, రెవెన్యూ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. **ఆత్రేయపురం** తహశీల్దార్‌గా ఎం.వెంకటరామయ్య నియమితులయ్యారు. ఆయన మంగళవారం బాధ్యతలను స్వీకరించి విధులకు హాజరయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన డివిఎన్. అనిల్‌కుమార్ రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు

వెంకటరామయ్య, తహశీల్దార్, ఆత్రేయపురం

కార్టూ'నిజం'



జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

సాయి విద్యాధర్

జాతీయస్థాయిలో నిర్వహించిన జెఇఇ మెయిన్స్ ఫలితాలు ఇటీవల వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో డాక్టర్‌బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వారికి మంగళవారం పలువురు అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం అమలాపురం నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు 2024 ఫేజ్-1 జెఇఇ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచారని అకడమిక్ డీన్ ఎం. సురేష్ తెలిపారు. 37 మంది విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని వీరిలో పన్నెండు మంది విద్యార్థులు అత్యధిక పెర్సంటాజ్ సాధించి నిట్ లో సీట్ లు పొందేందుకు అర్హత మార్కులు సాధించినట్లు కళాశాల ఎజిఎం ప్రసాద్ తెలిపారు. విద్యార్థులు బి.వరప్రసాద్, ఎం.భరద్వాజ్, ఎం.దుర్గా ప్రవీణ్, సుధీర్ జార్జ్, పి. లతిక, డి.శంకర్ లు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో సీట్లు సాధించనున్నారని తెలియజేశారు. విద్యార్థులకు శిక్షణ అందించిన అధ్యాపకులకు, సహకరించిన తల్లిదండ్రులకు కతజ్ఞతలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు పట్టాభి, శివన్నారాయణ, రవి , ఆనంద్, కృష్ణ, కుమార్ రాజా, ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.



తరుణ్ వెంకట లోకేష్

బండారు నవీన్

కొత్తపేట జెఇఇ మెయిన్స్ ఎగ్జామ్ లో కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన బండారు నవీన్ 99.9 పర్సంటేజ్ తో సత్తా చాటాడు. గంటి జెడ్‌పి హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ (సోషల్) గా పనిచేస్తున్న బండారు శ్రీనివాసరావు కుమారుడు నవీన్. నవీన్ ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. **ఆలమూరు** మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు తనయుడు శ్రీసాయి విద్యాధర్ జెఇఇ మెయిన్స్లో 99.1068 పర్సంటైల్‌తో ప్రతిభ కనబరిచాడు. ఈ విద్యార్థి విజయవాడ చైతన్య కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. పలువురు విద్యాధరను అభినందించారు. **రామచంద్రపురం** జెఈఈ మెయిన్స్ సెషన్ -1 ఫలితాల్లో మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు సత్తాచాటారని కరస్పాండెంట్ జివి.రావు తెలిపారు. రావు మాట్లాడుతూ కె. సుహర్షిత్ - 93.88,:కె. శ్రీ గురుదత్త 86.88, పి.మేఘన 86.78, ఐ. లాస్య 84.13, కె.తేజస్విని 82.32, పి.లక్ష్మి దుర్గ 80.17, ఎన్ఎంపి.లహరి 76.80, ఎస్.జ్యోతిక 76.57, ఎన్ఎస్‌టి. సంతోష్ 75.98, ఎన్‌విడి.ప్రియాంక 73.16, ఎ.ప్రత్యూష 75.56, బి.లక్ష్మి ప్రశాంత్ 71.62 పర్సంటైల్ సాధించినట్లు తెలియచేశారు. మోడరన్ ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపల్ పిఎస్.ప్రకాష్.ఈ సందర్భంగా విద్యార్థులకు మోడరన్ స్టాఫ్ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అకడమిక్ అడ్వైజర్ సిహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కె. గంగవరం మండలం సుందరపల్లి గ్రామానికి చెందిన అడపా తరుణ్ వెంకట లోకేష్ జేఈఈ మెయిన్ పరీక్షల్లో 99.36 పర్సంటైల్ సాధించాడు. లోకేష్ మాజీ సహకార సంఘం అధ్యక్షుడు అడపా నారాయణ స్వామి, మాజీ సుందరపల్లి సర్పంచ్ అడపా పద్మ సూర్య రామలక్ష్మిదేవి దంపతుల కుమారుడు. లోకేష్‌కు పలువురు అభినందనలు తెలిపారు

రామచంద్రపురం మోడరన్ జూనియర్ కళాశాల విద్యార్థులు

నేరాలు ఘోరాలు

భర్త చేతిలో భార్య హతం

ప్రజాశక్తి - కాట్రేనికోన

ప్రేమించి పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న భర్త చేతిలో భార్య హత్యకు గురైన సంఘటన మంగళవారం మండల పరిధిలోని కుండలేశ్వరం పంచాయతీ తనెలుపేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముమ్మిడివరం మండలం సోమిదేవరపాలెం గ్రామానికి చెందిన పెయ్యల ఈశ్వరరావు, వెంకట లక్ష్మి దంపతుల కుమార్తె దుర్గ కాట్రేనికోన మండలం కుండలేశ్వరం పంచాయతీ తనెలుపేట గ్రామానికి చెందిన జొన్నాడ దుర్గాప్రసాద్ ప్రేమించుకుని పెద్దల సమక్షంలో 2022 డిసెంబర్ 10న వివాహం జరిగింది. ఆ సమయంలో ఏ విధమైన కట్న కానుకలు ఇవ్వలేదు. పెళ్లయినప్పటి నుంచి కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతుండేవని, దానిలో భాగంగానే సోమవారం సాయంత్రం భార్య, భర్తలు మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలోనే భార్యను దుర్గాప్రసాద్ కొట్టడంతో ఆమె ఇంటిలోనే మృతి చెందింది. సమాచారాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్లో తెలియజేశారు. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. మృతురాలు జొన్నాడ దుర్గ సోదరుడు పెయ్యల శీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యువకునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణానికి చెందిన తిరుమలనేడి సాయి గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించడంతో సాయి తల్లిదండ్రులు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం మంత్రి దాడిశెట్టి రాజాను మర్యాదపూర్వకంగా కలిశారు. 37 మిల్లీమీటర్ల పొడవు, 41 మిల్లీమీటర్ల వెడల్పు, 43 మిల్లీమీటర్ల ఎత్తు 33 గ్రాముల బరువుతో అతి చిన్న వాషింగ్ మిషన్ తయారుచేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో స్థానాన్ని సాధించాడని వివరించారు. మరిన్ని రికార్డులు సాధించాలని కోరుతూ సాయికి మంత్రి రాజా ఆర్థిక సాయాన్ని అందచేశారు.

విద్యార్థులకు స్టీల్ కంచాల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కంచాలను పంపిణీ చేశారు. మిషన్ అన్నపూర్ణ సహాయనిధి వ్యవస్థాపకుడు దేవత రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వివేకానంద మున్సిపల్ యూపి పాఠశాల, దర్గాపేటలోని సాగర్ ప్రైమరీ పాఠశాల, కొత్తపేటలోని ప్రైబరీ పాఠశాల విద్యార్థులకు రూ.25 వేలు విలువచేసే 260 స్టీల్ కంచాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మోజు లక్ష్మి, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

తపాలా శాఖ సేవలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

తపాలా శాఖ అందిస్తున్న సేవలపై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని గోరింట గ్రామంలో తపాలా శాఖ సిబ్బంది తపాలా శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను అవగాహన ర్యాలీ ద్వారా వివరించారు. ఇంటింటికీ తిరిగి ఆర్‌డి, ఎస్‌బి, ఆర్‌పిఎల్ఐ, పిఎల్ఐ, పిపిఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, పొదుపు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేల్ ఓవర్ సిఎల్ త్రిమూర్తులు, బిపిఎం రామలక్ష్మి, రవి, ఈశ్వరరావు, రాజేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల మధ్య ఉద్రిక్తత

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో తలెత్తిన సమస్యతో రెండు గ్రామాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మంగళవారం ఇసుకపల్లి, ఉప్పరగూడెం ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు నాగులపల్లి ఉప్పరగూడెం ఆనుకుని ఉన్న స్థలాలను అప్పగించేందుకు అధికారులు ప్రయత్నించారు. దీంతో తమకు కాకుండా వేరే గ్రామాలకు చెందిన వారికి ఇక్కడ ఎలా ఇస్తారంటూ ఆ గ్రామ లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకుంది. ఈ నేపథ్యంలోనే పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగింది. తమ గ్రామాన్ని ఆనుకుని సేకరించిన భూమిలో తమకు స్థలాలు ఇచ్చి మిగిలిన స్థలాల్లో ఎవరికిచ్చిన మాకు ఇబ్బంది లేదని నాగులపల్లి ఉప్పరగూడెం గ్రామ పెద్దలు స్పష్టం చేశారు. అలాకాకుండా నాగులపల్లి ఉప్పరగూడెం వారికి పొన్నాడలో ఇచ్చి నాగులపల్లి ఉప్పరగూడెంలో ఉన్న భూమిలో ఇసుకపల్లి ఉప్పరగూడెం వారికి ఇస్తే ఇరు గ్రామాల మధ్య గొడవలు జరిగే అవకాశం ఉందని, కావున అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించి ఇరు గ్రామాలకు సమ్మతమైన రీతిలో సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆదిత్యలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో మంగళవారం విద్యార్థులు మరియు సిబ్బంది కోసం అపోలో షైన్ ఫౌండేషన్‌తో కలిసి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో కంటి వైద్య నిపుణులు, దంతవైద్యులు విద్యార్థులను, సిబ్బందిని పరీక్షించి తగు సూచనలు సూచించారు. గుండె పరీక్ష, సాధారణ ఆరోగ్య పరీక్షల ఆరోగ్య శిబిరం ఈ నెల 14న జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ డి.సతీష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో షైన్ ఫౌండేషన్ వైద్యులు, నర్సులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పరిణయశ్రీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పిఎసిఎస్ అధ్యక్షునికి సన్మానం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పిఎసిఎస్ అధ్యక్షునిగా నియమితులైన ఓలేటి వీరభద్రరావును తిరుమలలోని అతని స్వగృహంలో వేద గాయత్రి బ్రహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు అవసరాల కిషోర్ మాట్లాడుతూ రైతు సమస్యలు తెలిసినవాడు, సౌమ్యుడు, స్నేహశీలి అయిన చంటిబాబును పిఎసిఎస్ అధ్యక్షునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వై.శేఖర్, ఎన్.చిట్టిబాబు, నరసింహారావు, రమణారావు, రవి పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహనా ర్యాలీ

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్

ప్రజాశక్తి-అమలాపురం

జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా స్థానిక నల్ల వంతెన వద్ద నుంచి గడియారపు స్తంభం వరకు వాకాన్ ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రత నినాదాలు చేస్తూ అవగాహన పెంపొందించారు. ముందుగా ఈ ర్యాలీని నల్ల వంతెన వద్ద జిల్లా ఎస్‌పి ఎస్. శ్రీధర్ మంగళవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతకు నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రాణాలను కాపాడుకునే దిశగా ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. రోడ్డుకు కుడి వైపున నడవాలని,రోడ్డు దాటేందుకు పాదచారుల క్రాసింగ్ లైన్ల మీదనే రోడ్డు దాటాలన్నారు. రోడ్డు దాటి ముందు రెండు వైపులా వాహన రాకపోకలను పరిశీలన చేసుకుని రాకపోకలు లేని సందర్భంలోనే రోడ్డు దాటాలన్నారు. రోడ్లపై ఆటలు ఆడవద్దని, నిద్ర వచ్చినట్టు అనిపించినా లేదా అలసటగా అనిపించినా డ్రైవింగ్ ఆపివేయాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడరాదని సూచించారు. అధిక వేగం నివారించాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం తాగవద్దన్నారు. ద్విచక్ర వాహనంపై పయనించేవారు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనంలో పయనించేవారు సీట్ బెల్టులు తప్పని సరిగా ధరించాలన్నారు.జీబ్రా క్రాసింగ్ దగ్గర పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కారు నడిపే వ్యక్తి పక్కన ఉన్న వ్యక్తి సీట్ బెల్ట్ పెట్టుకోవడం తప్పనిసరన్నారు. వాహన చోదకులు వేగ పరిమితులను రోడ్ల పై ఎల్లప్పుడూ పాటించా లన్నారు. కారును నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే నిలిపి ఉండాల న్నారు. మలుపులు తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి ఎల్లప్పుడూ సిగ్నల్ ఇస్తూ, నెమ్మదిగా వెళ్లాలని, క్రమం తప్పకుండా కారు, ఇతర వాహనాలను మెయింటెయినెన్స్ చేయాలన్నారు.

పాల్గొన్న విద్యార్థులు, ఆటోడ్రైవర్లు

జిల్లా రవాణా అధికారి డి.అశోక్ ప్రతాప్ రావు మాట్లాడుతూ సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఆటో డ్రైవర్లతో ఈ ర్యాలీ నిర్వహించి రహదారి భద్రత పై నినాదాలు చేస్తూ గడియారపు స్తంభం వరకు నిర్వహించామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఓవర్ లోడింగ్ తదితర అంశాలపై అవగాహన పెంపొందిస్తూ ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, హెచ్ఎంలు, స్థానిక ప్రజాప్రతినిధులు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా జగన్ పాలన

ప్రజాశక్తి-అమలాపురం

ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి విశ్వరూప్, ఎంపీ అనురాధ

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సిఎం జగన్ పాలన చేస్తున్నారని, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమా లకు ప్రారంభోత్సవాలు శంకుస్థాప నలు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత మండల పరిధిలో మొల్లేటి వారి పాలెం నందు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాలు మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రం అల్ల వరంలో ఎంపీ లాడ్స్ నిధులైన రూ.15 లక్షల అంచనా వ్యయంతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన శిలాఫలకాలు ఆవిష్కరించి భూమి పూ చేశారు అనంతరం కోడూరుపాడు గ్రామంలో కోడూరుపాడు నుంచి రామారావు పేట వరకు ఎపి ఆర్ఆర్బి నిధులైన రూ69 లక్షలతో రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన బీటీ రోడ్డును కోడూరుపాడు వద్ద వారు ప్రారంభించారు. కోడూరుపాడు ఆకుల వారి వీధి నందు నిర్మించ నున్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. పెద్ద గరువులో సిసి రోడ్డును వారు ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కె టింగ్ కమిటీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, ఎంపిడిఒ కృష్ణమోహన్, ఎంపిపి శేషారావు, జెడ్‌పిటిసి సభ్యురాలు సి గౌతమి, సర్పంచి బొమ్మి బాల వేణి, స్థానిక ప్రజాప్రతినిధు లు తదితరులు పాల్గొన్నారు.

అనధికార ఆక్వా సాగుపై కోర్టు చర్యలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం


సన్నవిల్లిలో ఆక్వా చెరువులను పరిశీలిస్తున్న మత్స్యశాఖ అధికారులు

అనధికార ఆక్వా చెరువులపై కోర్టు చర్యలు తీసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇవి.. సన్నవిల్లిలో అనధికారకంగా 89 ఎకరాల్లో ఆక్వా సాగు జరుగు తుందంటూ గ్రామానికి చెందిన చిక్కం నాగ వెంకట శ్రీనివాస్ గతంలో కోర్టును ఆశ్రయించారు. అనధికారికంగా గ్రామంలో ఆక్వా సాగు చేయడం వల్ల భూగర్భ జలాలు కలుషితమై పోవడంతో పాటు గ్రామం మొత్తం కాలుష్య కోరల్లో చిక్కుకొని అనేక రోగాల బారిన పడుతున్నారంటూ కోర్టుకు తెలిపారు.

దీనిపై స్పందించిన కోర్టు ఆక్వా సాగును నిలుపుదల చేయాలంటూ కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసింది.దీంతో ఆక్వా సాగు నిలుపుదల చేయాలంటూ ఆక్వా రైతులకు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం మత్స్యశాఖ జెడి ఎన్.శ్రీనివాసరావు, ఎఫ్‌డిఒ బి.హేమానంద్, విఆర్ఒ పి.బాలాజీరావు సన్నవిల్లిలో ఆక్వా చెరువుల వద్దకు వచ్చి కోర్టు ఆదేశాలు ఏ మేరకు అమలవుతున్నది పరిశీలించారు 89 ఎకరాల ఆక్వా చెరువుల్లో కొద్దిగా సాగు ఉండడాన్ని అధికారులు గుర్తించి రైతులతో మాట్లాడారు. పంట చేతికొచ్చే దశలో ఉన్నందున కొద్దిగా ఉంచామని సాగు చేయమని రైతులు అధికారులకు తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలి

ప్రజాశక్తి-అంబాజీపేట


గంగలకుర్రులో బాబు ష్యూరిటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు

వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు వివరించి, చైతన్య పరుస్తున్నామని క్లస్టర్ ఇన్చార్జ్ నాగాబత్తుల వెంకట సుబ్బారావు అన్నారు. గంగలకుర్రులో దూనబోయిన బాబి ఆధ్వర్యంలో మంగళవారం 134,135 క్లస్టర్ లలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, గ్రామ నాయకులు యర్రంశెట్టి వీరభద్రరావు, కమిడి వివి.సత్యనారాయణ, అధికారపు బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

టేకిలో 'బాబు ష్యూరిటీ'

కపిలేశ్వరపురం మండలంలోని టేకి గ్రామంలో మంగళవారం 2వ రోజు నిర్వహించిన 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికీ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతోందని, ఈ పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని రాష్ట్రాన్ని కాపాడాలంటే టిడిపి - జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలంతా పని చేయాలని కోరారు. వైసిపి ప్రభుత్వంలో నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు, పెట్రోల్, గ్యాస్ చార్జీలు విపరీతంగా పెంచడమే కాకుండా చెత్తపై కూడా పన్ను వేసిందని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ సురేష్ బాబు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ సురేష్ బాబు, పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారి సుప్రియ తదితరులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా పరిశుభ్రత తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. స్థానిక గొల్లపుంత కాలనీలోని ఎస్‌విఎస్ఆర్ ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఆవరణలో వేసిన ఇసుక, కంకర తదితర నిర్మాణ పనుల సామగ్రిని తొలగించాలని ఆదేశించారు. వీరి వెంట ఆర్ఐ గౌరీ, విఆర్ఒ రాముడు, సచివాలయ సిబ్బంది దొరబాబు,అశోక్ లు ఉన్నారు.

పాల్గొన్న 'ఆర్ఎఎఫ్,' కొత్తపేట డిఎస్‌పి, రూరల్ సిఐ, ఎస్ఐలు

కొత్తపేటలో ఆర్ఎఎఫ్ కవాతు

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేటలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఎఎఫ్) స్థానిక పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కవాతు నిర్వహించారు. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈ కవాతును నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి కవాతు ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా కమ్మిరెడ్డి పాలెం మారుతి సెంటర్, పలివెల వంతెన వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ, రూరల్ సిఐ రామ్ కుమార్, ఎస్ఐలు అశోక్, జ్వాలా సాగర్, శశాంక తదితరులు పాల్గొన్నారు.

17న వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 17న వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షులు గోపి కాశీవిశ్వనాథ్ తెలిపారు. 'ప్రపంచ శాంతిలో యువత పాత్ర' అనే అంశంపై నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీలకు సంబంధించిన గోడ పత్రికను మంగళవారం రాజీవ్ గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో 8, 9, 10 తరగతి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్, గవర్నమెంట్, జిల్లా పరిషత్ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చుని తెలిపారు. రోటరీ క్లబ్ కాకినాడ కార్యదర్శి అరిగెల బాబి మాట్లాడుతూ ఈ పోటీల్లో విజేతలకు నగదు బహుమతిని ప్రదానం చేయటం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్‌విఎల్.రాజు, రోటరీ క్లబ్ సభ్యులు పివి. సుబ్బారావు, ఈశ్వర్‌రావు, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి పై అంతస్తు భవన నిర్మాణాన్ని నాబార్డు నిధులు రూ.4.4 కోట్లతో నిర్మించారు. ఆ భవనాన్ని మంగళవారం ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని తెలిపారు. మండలంలో నిరుపేదలు ఎక్కువగా ఉంటారని, వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. ఇకపై ఒక్క కేసు కూడా కాకినాడ వెళ్లకుండా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, జడ్‌పి మాజీ చైర్మన్ దున్న జనార్ధనరావు, పార్టీ నాయకులు కాదా గోవిందకుమార్, రాయుడు గంగాధర్, ఎంపిటిసి సభ్యులు చిట్టూరి లలిత పద్మ, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌కు కారకులపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

మాట్లాడుతున్న బిఎస్‌పి, పిడిఎస్‌యు నాయకులు

నియోజకవర్గం లోని ఆదివారపుపేటలో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం 52 మంది పిల్లలకు ఫుడ్ పాయిజన్‌కి కారణం అయినవారిపై చర్యలు తీసుకోవాలని బిఎస్‌పి ఎంఎల్ఎ అభ్యర్థి సుబ్బుభాయ్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు పిడిఎస్‌యు నాయకులతో కలిసి గురుకుల హాస్టల్ విద్యార్థులను పరామర్శించారు. అనంతరం విద్యార్థులను ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ప్రిన్సిపల్ ఎన్‌వి.నాగేశ్వరరావు తో మాట్లాడారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వారికి వివరించారు దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు ప్రిన్సిపల్ కు సూచించారు పిడిఎస్‌యు నాయకులు సిద్ధు, బిఎస్‌పి జిల్లా నాయకుడు ప్రత్తిపాటి బుల్లి రాజు, బిఎస్‌పి రామచంద్రపురం సిటీ అధ్యక్షులు షేక్ అలీ హుస్సేన్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యార్థులను పరామర్శించిన వారిలో ఎంపీ సుభాష్ చంద్రబోస్, వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్, టిడిపి నాయకులు రెడ్డి సుబ్రమణ్యం, ఎంపిపి అంబటి భవాని, మున్సిపల్ చైర్మన్, గాదంశెట్టి శ్రీదేవి, తదితరులు విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

యానాం వార్తలు

ఒఎన్‌జిసి ఇడితో ఎంఎల్ఎ భేటీ

ప్రజాశక్తి - యానాం

యానాం మత్స్యకారులకు ఒఎన్‌జిసి నుంచి రావాల్సిన నష్టపరిహారం వ్యవహారంపై ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆ సంస్థ ఇడితో భేటీ అయ్యారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ మత్స్యకారులకు సంబంధించి వేట నష్టపరిహారంపై చర్చించినట్లు తెలిపారు. పరిహారం ప్రభుత్వ ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు మొత్తం 5,462 మందికిగాను ఎలాంటి అనుమతులు రాలేదని రత్నేష్ కుమార్ తెలిపార న్నారు. అయితే లబ్ధిదారుల జాబితాలో ఎలాంటి లోపాలు లేవని, ప్రభుత్వానికి పూర్తి నివేదిక పంపినట్లు తెలిపారు. మత్స్యశాఖ సెక్రటరీతో ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు. మత్స్యకారులకు నష్ట పరిహారం బ్యాంక్ ఖాతాలో జమ చేయబడుతుందని, ఎవరు ఆందోళన చెందవద్దన్నారు.

దస్తావేజులు పోయినవి

తెలంగాణా రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్, డోర్ నెం. 2-11-25సి-1, అన్నపూర్ణ నగర్, ఆంధ్రాబ్యాంకు ఎదురుగా నివసించుచున్న **బోనం బాలా త్రిపురసుందరి,** W/o. ఎం.వెంకటేష్ తెలియజేయునది...

నాకు తెలంగాణా రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, శేరిలింగంపల్లి GHMC నందలి రాయదుర్గ్ పన్మక్త గ్రామం నందు నంది హిల్స్ **R.S. No. 5/3** లో **Plot No. 257/B, 688.88 sq.yds site** కలదు. సదరు ఆస్తికి సంబంధించిన దాక్యుమెంట్స్ మరియు లింక్ దాక్యుమెంట్స్ ఒరిజినల్స్ 1) **D.No. 13315/2021, Dt. 8-3-21,** 2) **19-5-2005** తేదీ గల **Sale Deed.** 3) **Dt. 2-5-16 Sale Deed No. 3125/2016,** 4) **GPA** దాక్యుమెంట్ నెం. **26/2016, Dt. 5-01-2016,** 5) **GPA** దాక్యుమెంట్ నెం. **27/2016, Dt. 5-01-2016,** మరియు సదరు ఆస్తికి సంబంధించిన **EC** మొత్తం దాక్యుమెంట్లను ది. **07-2-2024**న వెంట పెట్టుకొని హైదరాబాద్ నుండి మాకు కావలసినవారు తూ॥గో॥జిల్లా కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణంకు చెందిన పత్తివాడ రామారావు వద్దకు వెళ్ళి సదరు ఆస్తి అమ్మదలచి సదరు ఒరిజినల్ దస్తావేజులు వార్కి చూపించి వారు జిరాక్స్ అడుగగా కొవ్వూరు పట్టణంలో గల జూనియర్ కాలేజ్ వద్ద నున్న జిరాక్స్ షాపునకు వెళ్ళగా మార్గమధ్యలో మొత్తం దాక్యుమెంట్స్ పడిపోయినవి. దయచేసి దొరికినవారు క్రింద తెలియజేసిన అడ్రస్సుకు సమాచారం యివ్వగలరు అని కోరుచున్నాము.

శ్రీమతి బోనం బాలా త్రిపురసుందరి
W/o. ఎం.వెంకటేష్
డోర్ నెం. 2-11-25సి-1,
ఆంధ్రాబ్యాంకు ఎదురుగా, అన్నపూర్ణ నగర్
ఉప్పల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం గ్రామం, డి.నెం. 7-170 కాపురస్తురాలు కొయ్య సుమిత్ర, తండ్రి: ధర్మన్న అను నా యొక్క **పాస్‌పోర్టు నెం. బి1783825** ది. 01-02-2024న నా యొక్క స్వగ్రామంలో అనగా సమిశ్రగూడెంలో ఇల్లు మారుతుండగా నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

కొయ్య సుమిత్ర, తండ్రి: ధర్మన్న
సెల్: 8500077552

In the Court of the Civil Judge (Junior Division) at Bhimadole, Eluru District
O.S. 50/2019

Between:
Yalamarthi Sameera, rep. by her GPA Holder, Yalamarthi Sudharani ***...Plaintiff***
Vs
Yalamarthi Rammohana Rao Chowdary & Others ***...Defendants***

To:
కాకర్ల సీతాలక్ష్మి, (D4), W/o. అజయ్ గోష్, R/o. D.No. 4-21, K.Bapaiah, పసలపూడి, ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావాను వాది అయిన యలమర్తి సమీర గారు భీమడోలు కోర్టులో ప్రతివాదులపై దాఖలు చేసియున్నారు. సదరు దావా గ్రంథంలో 4వ ప్రతివాది అయిన కాకర్ల సీతాలక్ష్మి, W/o. అజయ్ గోష్, R/o. పసలపూడి, ఉండ్రాజవరం అను వారికి నోటీసు నిమిత్తం ది. 26-2-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కావున 4వ ప్రతివాది పై కోర్టు వారి ఎదుట **ది. 26-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారిని ఎక్సుపార్టీ చేసి దావా తీర్మానము చేయబడును.

డి.సత్యనారాయణ
ఎస్.గోపాలకృష్ణ
భీమడోలు
ది.10-2-2024 వాది తరపు న్యాయవాదులు

In the Court of the Hon'ble Senior Civil Judge, Pithapuram
I.P. 8/2021

Between:
A.V.V.Satyanarayana ***...Petitioner***
AND
P.Ramachandra Rao & Others ***...Respondents***

R-10: Valluri Mahalakshmi, W/o. Veera Venkata Satyanarayana, Dwarakamai Apartments, 4th Floor, Ganjamvari Street, D.No. 25-6-12, Kakinada. ***...R10 (10th Respondent)***

పేపర్ పబ్లికేషన్

పై నంబరు దావాలో మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా పుచ్చుకొనక ఎవేడ్ చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం మీరు **ది. 19-02-2024వ సం॥ తేదీని ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారు ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పై గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం తెలియచేయడమైనది.

పిట్టల రాజేంద్రప్రసాదరావు
పిఠాపురం, సెల్: 9440771414

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM XIII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, AT ANAKAPALLE

I.A. 79/2023 in O.S. No 71/2023

Between:
Jonnarapu Rajeswari and others . . . Plaintiffs
And:
Sivakota Ashirvadam . . . Defendant

NOTICE

To:
Sivakota Ashirvadam,
S/o Peda Appa Rao, D.No 9-171,
Kothapeta Village Gollapudi,
East Godavari District.

Please take notice that the above suit, which is filed against you for grant of permanent injunction, stands posted to **29-02-2024** for your appearance. If you have any objection you may attend either personally or through an advocate before the above said Court at **10.30 A.M. on 29-02-2024** failing which the matter will be decided exparte in your absence.

(By order of the Commission)

KANDREGULA
LEELA HARI PRASAD,
Advocate, Gajuwaka,
Visakhapatnam-26,
Visakhapatnam, Cell: 81432 72790
Dt: 13-02-2024

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 28/2023
O.S. No. 175/2018

Between:
గద్దె అనంతలక్ష్మి ***...DHR***
AND
కూసు భవాని ***...JDR***

To:
కూసు భవాని, W/o. లేటు త్రిమూర్తులు, వయస్సు 50, గృహిణి, డో.నెం. 3-103, హైస్కూల్ దగ్గర, కేసవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. ***...JDR***

పై నెంబర్ E.P. లో మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపుతున్నా తీసుకొనక బుద్ధిపూర్వకంగా కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసికూడా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **ది. 12-03-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై కేసులో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ తెలియజేసుకోవలెను. ఆరోజున మీరు కోర్టుకి హాజరు కాని పక్షంలో పై కేసులో మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందు మూలంగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చర్లా సతీష్
ఆలమూరు న్యాయవాది, ఆలమూరు
ది.12-2-24 సెల్: 9030314955

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 131/2023
O.S. No. 62/2023

Between:
గానుగుల శ్రీనివాసు -పిటిషనర్/వాది
AND
శింగంశెట్టి నాగబాబు & అనదర్ ***-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు***

To:
1. శింగంశెట్టి నాగబాబు, S/o. లేటు గోవిందు, వయస్సు 30 సం॥లు, వ్యాపారం, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2. శింగంశెట్టి లక్ష్మి, W/o. లేటు గోవిందు, వయస్సు 50 సం॥లు, గృహిణి, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

-1, 2 రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

పై నెంబర్ దావాలో మీ ఇరువురికి కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపుతున్నా తీసుకొనక బుద్ధిపూర్వకంగా కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసికూడా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు ఇరువురూ **ది. 01-03-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై పై నెంబర్ దావాలో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలియజేసుకొనవలెను. ఆరోజున మీరు కోర్టుకు హాజరు కాని పక్షములో దావా మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చర్లా సతీష్
ఆలమూరు న్యాయవాది, ఆలమూరు
ది.12-2-24 సెల్: 9030314955

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 62/2023

Between:
గానుగుల శ్రీనివాసు -వాది
AND
శింగంశెట్టి నాగబాబు & అనదర్ ***-ప్రతివాదులు***

To:
1. శింగంశెట్టి నాగబాబు, S/o. లేటు గోవిందు, వయస్సు 30 సం॥లు, వ్యాపారం, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2. శింగంశెట్టి లక్ష్మి, W/o. లేటు గోవిందు, వయస్సు 50 సం॥లు, గృహిణి, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

-1, 2 ప్రతివాదులు

పై నెంబర్ దావాలో మీ ఇరువురికి కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపుతున్నా తీసుకొనక బుద్ధిపూర్వకంగా కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసికూడా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు ఇరువురూ **ది. 01-03-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై పై నెంబర్ దావాలో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలియజేసుకొనవలెను. ఆరోజున మీరు కోర్టుకు హాజరు కాని పక్షములో దావా మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చర్లా సతీష్
ఆలమూరు న్యాయవాది, ఆలమూరు
ది.12-2-24 సెల్: 9030314955

బహిరంగ వేలం ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కొవ్వూరు
ఫైనల్ డిక్రీ నెం. 09/2011
ఒ.యస్. నెం. 780/2002

పిటీషనర్స్:
1. వందనపు చంద్రావతి
మరియు ఇతరులు
మరియు
రెస్పాండెంట్స్:
1. బొమ్మ సత్యనారాయణ
మరియు ఇతరులు

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఆదేశాల ప్రకారం పైన తెలిపిన దావా నెంబరులోని డిక్రీ అమలుపరుచు క్రమములో శ్రీ కోర్టు వారి ఆదేశాలపై నియమించబడిన అడ్వకేట్ కమిషనరు వారు జారీ చేస్తున్న బహిరంగ వేలం ప్రకటన.

పైన తెలియపరచిన దావా డిక్రీలో షెడ్యూలు ఆస్తి దొండపూడి గ్రామపంచాయతి, రాజంపాలెం గ్రామములోని 46 సెంట్ల 7 గజముల ఖాళీ స్థలములో టేకు చెట్లు, ఒక వేప చెట్టు మరియు పాతబడిన రైస్‌మిల్లు నందు గల పాత యినుము మిషనరీ మరియు చెక్కలు షెడ్యూలు ఆస్తి వద్ద బహిరంగ వేలం జరుపుట వలన వచ్చే ఆదాయము కోర్టు వారికి జమ చేయవలసినందున సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందుట వలన **ది. 02-3-2024వ తారీకు ఉదయం 10.00 గం॥లకు** రాజంపాలెం గ్రామంలో షెడ్యూలు ఆస్తి వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును అని తెలియజేయడమైనది.

వేలం వేయు రకములు: 1. టేకు చెట్లు, 2. వేప చెట్టు, పాత యినుము మిషనరీ మరియు చెక్కలు

మెరుపో గోపి
కొవ్వూరు అడ్వకేట్ / కమిషనర్
14-2-2024 సెల్: 9989279610